# TANA FOUNDATION INDIA (TFI)

# Project VAARADHI

*Empowering the Underprivileged through Education*

**Changing the lives of 550 children in East Godavari & West Godavari Districts of Andhra Pradesh**

**Project Annual Report for FY 2017 - 2018**

*Surya Prasad Padala*

*13th April, 2018.*

## 1. Purpose of Project Vaaradhi - ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ తల్లి గాని, తండ్రి గాని, ఇద్దరూ గాని లేని నిరుపేద విద్యార్థులకు ఒక బాసటగా నిలిచి, **పదవ తరగతి పూర్తి అయ్యేవరకు** ఇంటి నుండి బడికి ఆనందంగా, తృప్తిగా వెళ్ళడానికి వాళ్ళకి అవసరమైన కనీస అవసరాలు సమకూర్చి, అవసరాన్ని బట్టి వైద్య సహాయం అందిస్తూ, అన్నింటి కన్నా ముఖ్యంగా వాళ్ళకి అవసరమైన ఉపాధి నైపుణ్యాలు **(employability skills - computer literacy)** కూడా నేర్పించి, పదవ తరగతి పూర్తి అయ్యేలోపు బయటి పిల్లలతో పోటీ పడే స్థాయికి చేరుకునే ఒక ఆత్మస్థైర్యాన్ని వాళ్ళలో నింపాలన్నదే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం.

## 2. Vision of Project Vaaradhi

తన కుటుంబ నేపథ్యం తో గాని అంగ వైకల్యంతో గాని సంబంధం లేకుండా, స్వీయ అవగాహన ద్వారా తన సామర్థ్యాన్ని తను అంచనా వేసుకోగలిగి, తన చుట్టూ ఉన్న అవకాశాలని అందిపుచ్చుకుని, జీవితంలో ఎదిగేలా ప్రతీ బిడ్డలో సాధికారత (empowerment) రావాలి. In every corner of Amercia and all over the world, intelligence and energy are evenly distributed whereas the opportunity, investment and effective organizations are not. As a result billions of people are denied the chance to live their lives to the fullest and millions die each year needlessly. - Bill Clinton in his book *'Giving'*.

## 3. What are the basic needs provided - ఎటువంటి అవసరాలు కల్పిస్తారు ?

- ✓ సంవత్సరం మొత్తానికి సరిపడా నోట్ పుస్తకాలు, పెన్స్, కంపాస్ బాక్స్, ఎగ్జామ్ పేడ్, స్కూల్ బ్యాగ్.
- ✓ 2 జతల బట్టలు (daily wear) & చెప్పులు (footwear).
- ✓ ఇంటి నుంచి బడికి దూరం నుండి నడిచి వచ్చే పిల్లలకి సైకిళ్ళు.
- ✓ అవసరమైన పూర్తి వైద్య సహాయం - డాక్టర్ సంప్రదింపులు, ఆరోగ్య పరీక్షలు, మందులు, ఆపరేషన్లు అన్నీ..
- ✓ Mature అయిన ప్రతీ అమ్మాయికి ప్రతీ నెలా శానిటరీ నేప్‌కిన్స్, వాటిని భద్రపరచుకోవడానికి 1 pouch, రుతుచక్రం యొక్క క్రమబద్ధత తెలుసుకోవడానికి 1 menstruation chart మరియు రుతుస్రావం గురించి పూర్తి అవగాహన కలిగించే 1 handout (SWECHHA book).











## 4. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు అంతా ఉచితం కదా, ఇలాంటి ప్రాజెక్ట్ అవసరం ఏముంది?

**ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభ్యమయ్యేవి:**

✓ టెక్స్ట్ బుక్స్, 2 జతల యూనిఫాం, మధ్యాహ్న భోజనం (mid-day meal), బోధన (tution), 9వ తరగతి ఆడపిల్లలకి సైకిళ్ళు (కొన్ని పాఠశాలల్లో మాత్రమే .. అది కూడా ప్రభుత్వ బడ్జెట్ అనుసరించి మరియు మన నాయకులకు గుర్తున్నంతవరకు).

**ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభ్యం కానివి:**

- నోట్ పుస్తకాలు మరియు ఇతర స్టేషనరీ.
- బడికి దూరం నుంచి నడిచి వచ్చే పిల్లలందరికి సైకిళ్ళు.
- వైద్య సహాయం మరియు ఇతర వ్యక్తిగత అవసరాలు.

వారధి ప్రాజెక్ట్ లో ఉండే పిల్లలకి కనీస అవసరాలు తీర్చుకునే తాహతు ఉండదు. కొంతమంది పిల్లలు వాళ్ళ పుస్తకాలు ప్లాస్టిక్ సంచుల్లో, గోనె సంచుల్లో పెట్టుకుని బడికి వస్తారు. కొంతమంది కాళ్ళకి చెప్పులు కూడా ఉండవు. వీళ్ళు తమ సహ విద్యార్థులతో పోల్చుకుని ఆత్మన్యూనతా భావానికి గురయ్యే అవకాశం ఉంది. పైగా ఇంట్లో ఒక ఆదరణ, ప్రేమ, పలకరింపు ఉండవు. పెద్దవాళ్ళు పనిలోకి వెళతారు. వీళ్ళు బడికి వస్తారు. ఆ రెంటికీ తేడా కూడా తెలీని పరిస్థితి కొందరిలో ఉంటుంది. చదువు ప్రాముఖ్యత, తమ బలాలు, బలహీనతలు, తమ చుట్టూ, ఉన్న అవకాశాలు వంటి విషయాల గురించి వాళ్ల స్థాయికి దిగి అర్థమయ్యే విధంగా చేప్పే ప్రయత్నం జరగదు. ఈ అవగాహనా రాహిత్యం వల్ల, చాలా మంది పిల్లలు 10వ తరగతి దాటకుండానే బడి మానేసే (drop out) ప్రమాదం ఉంది. అలాంటి మగపిల్లలు కిరాణా కొట్టుల్లో, మెడికల్ షాపుల్లో పనికి కుదిరి పోతున్నారు. ఆడపిల్లలకి అయితే పెళ్ళిళ్లు చేసి పంపించేస్తున్నారు. కొంత మంది పిల్లలు చెడు మార్గాలకి అలవాటు పడి సమాజానికి ఒక ప్రతికూల శక్తిగా (negative force) తయారవుతున్నారు.

కాబట్టి ఇటువంటి నేపథ్యం ఉన్న పిల్లలకి పాఠశాల స్థాయిలోనే కాస్త ఆదరణ చూపించి, కనీస అవసరాలు సమకూర్చి, వారిలో సాధికారత పెంపొందించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి అవసరం కోసమే రూపకల్పన చేయ్యబడిన ప్రాజెక్ట్ వారధి.

## 5. పేద పిల్లల కోసం ప్రభుత్వ పరంగా చాలా పథకాలు ఉన్నాయి కదా? కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు కదా, మరెందుకు ఇలాంటి వారికి చేరడం లేదు ? సమస్య ఎక్కడుంది ?

నిజమే, ప్రభుత్వ పరంగా పేదపిల్లల కోసం pre-matric scholarships పథకం అమలులో ఉంది. కాని దాని కోసం పూర్తి అవగాహన పిల్లలకి గాని, తల్లిదండ్రులకి గాని ఉండదు. వాటి కోసం ఎప్పుడు, ఎలా, ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో తెలీదు. ఉచిత వైద్య సహాయం కోసం JBAR (Jawahar Bala Arogya Raksha) & RBSK (Rashtriya Bala Swasthya Karyakram) లాంటి పథకాలు ఉన్నాయి. పాఠశాలల్లో ఉన్న ప్రతీ విద్యార్థికీ నెల నెలా వైద్య పరీక్షలు చెయ్యాలి. రక్త హీనత వంటి సమస్య

నివారణ కోసం IFA (Iron + Folic Acid) tablets ప్రతీ వారం ఇవ్వాలి. కాని ఇటువంటి పథకాలు క్షేత్ర స్థాయిలో ఏ పాఠశాలలో అమలు కావు. వీటి గురించి సరైన ప్రచారం ఉండదు. ఎవ్వరికీ అవగాహన ఉండదు. ఇవన్నీ కేవలం కాగితాలకి మాత్రమే పరిమితం.

కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే తమ సొంత ఖర్చుతో ఇటువంటి పిల్లలని ఆదరించి, స్థానిక వ్యక్తులు, సంస్థల సహకారంతో కనీస అవసరాలు తీర్చడం, వైద్య సహాయం అందించడం జరుగుతుంది.

**ఉదాహరణ 1:** బూరుగుపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీనివాస్ అనే ఒక 7వ తరగతి అబ్బాయికి గుండెలో రంధ్రం ఉంది. ఎదుగుదల లేదు (under weight & under height). ఆ అబ్బాయికి అమ్మమ్మ, తాతయ్య తప్ప ఎవరూలేరు. వారధి ప్రాజెక్ట్ లో ఆ అబ్బాయిని తీసుకున్నాక ఒక మెడికల్ క్యాంపు లో రొటీన్ గా జరిగిన పరీక్ష లో ఈ సమస్య బయటపడింది. (Congenital Heart Disease - **Atrial Septal Defect -** ASD) అప్పటి వరకు ఈ సమస్య ఉన్నట్టు ఎవ్వరికీ తెలియదు. వెంట వెంటనే ఫాలో అప్ చెయ్యడం వల్ల ఆ అబ్బాయికి ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించడం జరిగింది. తరువాత ఆ అబ్బాయి పూర్తిగా కోలుకున్నాడు. చక్కగా ఎదిగాడు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉండి చక్కగా చదువుకుంటున్నాడు. ఆపరేషన్ మాత్రం ఆరోగ్యశ్రీ (NTR వైద్య సేవ) పథకం ద్వారా ఉచితంగానే చెయ్యడం జరిగింది. కాని దానికి ముందు జరిగే డాక్టర్ సంప్రదింపులు, వైద్య పరీక్షలు, మందులు, ప్రయాణం ఖర్చులు ..... వీటన్నిటికీ అవసరమైన ఆర్థిక స్థోమత గాని, అవగాహన కాని ఇటువంటి కుటుంబాల్లో ఉండవు. ఇదీ సమస్య. వారధి ప్రాజెక్ట్ ద్వారా ఆ వ్యాధి సమయానికి బయటపడింది కాబట్టి అబ్బాయికి ప్రాణాపాయం తప్పింది అని డాక్టర్స్ చెప్పారు.

**ఉదాహరణ 2:** కిర్లంపూడి హైస్కూల్ లో చదువుతున్న సలగల కుమారి అనే ఒక అమ్మాయికి తరచు ఫిట్స్ (Frequent convulsions) వచ్చేది. క్లాస్ రూమ్ లో అకస్మాత్తుగా తనకి తెలియకుండా పరధ్యానంలోకి వెళ్ళిపోయేది. ఇది ప్రతీ రోజు జరిగేది. అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించి, ఒక సంవత్సరం పాటు ట్రీట్‌మెంట్ (Tab Sodium Valproate 500 mg) ఇచ్చిన తరువాత ఆ అమ్మాయి పూర్తిగా కోలుకుంది. మన ప్రాజెక్ట్ లో తను చేరకముందు వాళ్ళ అమ్మమ్మ అమ్మాయిని ఎవరికి చూపించాలో, ఎక్కడికి వెళ్ళాలో తెలీక ఏడుస్తూ కూర్చునేది.

**ఉదాహరణ 3:** పిఠాపురం మున్సిపల్ హై స్కూల్ లో చదువుతున్న గణేష్ ఒక అబ్బాయికి చేయి విరిగితే ఇంప్లాంట్స్ తీసివేసే సమయం వచ్చినప్పుడు అది మాత్రం ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి రాదు. ఆపరేషన్ ఖర్చు 25 వేలు అవుతాయి అన్నారు. అంత డబ్బు ఖర్చుపెట్టే దారి లేక చాలా రోజులు అలానే ఉంచేశారు. ఈ అబ్బాయి వారధి ప్రాజెక్ట్ లో వచ్చిన తరువాత పరిస్థితి గమనించి పూర్తి ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. వారధి ప్రయాణంలో ఇలాంటి సంఘటనలు, అనుభవాలు చాలా ఉన్నాయి.

ఇటువంటి సమస్యల పరిష్కారాల గురించి వ్యవస్థాగతమైన మార్పుల కోసం కొందరు వ్యక్తులు, సంస్థలు పని చేస్తున్నాయి. కాని మార్పు రావడానికి కొంత సమయం పడుతుంది. అప్పటిలోగా నష్టం జరగకూడదు కాబట్టి వారధి లాంటి ప్రాజెక్ట్స్ అవసరం ఉంది.

## 6. Uniqueness of Vaaradhi - వారధి ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏంటి?

Emotional connectivity is the uniqueness of this project.

ఈ ప్రాజెక్ట్ లో పిల్లలకి ఇచ్చే పుస్తకాలు, బట్టలు, వైద్య సదుపాయం ఒక ఎత్తు అయితే, వాళ్ళ ఇళ్ళకి స్వయంగా వెళ్ళి, అక్కడే కూర్చుని మాట్లాడుతూ, వాళ్ళ భావోద్వేగాలను పంచుకుంటూ, చదువు పట్ల, జీవితం పట్ల వాళ్ళ మనోగతాన్ని మార్చగలగటం (mindset change) మరొక ఎత్తు. ఇదే అసలు కోణం. ఎటువంటి రక్త సంబంధం లేని ఒక సంస్థ స్వయంగా ఇళ్ళకు వచ్చి, తమ పిల్లల్ని వాళ్ళ పిల్లలుగా చూసుకోవడం, అన్ని అవసరాలు తీర్చడం ద్వారా, “మా పిల్లల భవిష్యత్తుకు ఎటువంటి ఆటంకం లేదు” అనే ఒక ధైర్యాన్ని ఆ కుటుంబాల్లో కలగజేస్తున్నాం.

**కొన్ని సమాధానాలు / అనుభవాలు**

- మా అమ్మాయి పుష్పవతి అయిపోగానే దానిని బడి మాన్పించి, పెళ్ళి చేసేసి పంపేద్దాము అనుకునేదాన్ని, కాని మీరు ఈ వారధి ప్రాజెక్ట్ ద్వారా మా పిల్లలని ఇంతలా ఆదరిస్తున్నప్పుడు నేను కూడా నా ఆలోచన మార్చుకున్నాను. ఇంకాస్త ఎక్కువ కష్టపడి నా కూతుర్ని ఎలా అయినా మంచి చదువు చదివించాలి. పదిమందికి అన్నం పెట్టే స్థాయిలో నిలబెట్టాలి అనే ఒక పట్టుదల నాలో కలిగింది - *ఒక తల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్, నరేంద్రపురం.*
- ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏంటంటే లబ్ధి నేరుగా పిల్లవాడికి చేరుతుంది. పిల్లల్లో హాజరు పెరగడం, గతంలో ఎంతో డీలా పడినట్లు, నిరాశగా ఉండే పిల్లలు ఒక నూతనమైన ఉత్సాహంతో చదువు పట్ల ఆసక్తి పెంచుకోవడం మేము స్పష్టంగా గమనించాం - *హెడ్ మాస్టారు, జిల్లా పరిషత్ హై స్కూల్, రాపర్తి.*
- పేరెంటల్ కేర్ లేక చదువు మానేసి వేరే మార్గాల్లో దారి తప్పే అవకాశం ఉన్న యువతను సరైన దారిలో పెట్టడం కోసం ప్రయత్నిస్తున్న వారధి ఒక అద్భుతమైన ప్రాజెక్ట్ - *మండల విద్యా శాఖాధికారి, గొల్లప్రోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.*

## 7. Statistics of Project - ఎంత మంది లబ్ధి పొందుతున్నారు?

**FY 2017 - 2018**

వారధి పథకం అమలులో ఉన్న మండలాలు : 13 పాఠశాలలు : 65

మొత్తం విద్యార్థులు : **541** బాలురు : **234 (43%)** బాలికలు : **307 (57%)**

| | | |
|---|---|---|
| అమ్మ మాత్రమే ఉన్నవారు | : | 398 (74%) |
| నాన్న మాత్రం ఉన్నవారు | : | 43 (8%) |
| అమ్మ, నాన్న ఇద్దరూ లేని వారు | : | 64 (12%) |
| అమ్మ, నాన్న ఇద్దరూ ఉన్న వారు | : | 36 (8%) |

(కొన్ని కుటుంబాల్లో ఇద్దరూ బ్రతికే ఉన్నా, వాళ్ళు ఒక చోట లేకపోవడం, ఎవరో ఒకరు అనారోగ్య కారణాల వల్ల పూర్తి విశ్రాంతిగా ఉండటం, ఇతరత్రా సమస్యలు వల్ల ఆ పిల్లలని కూడా వారధిలో చేర్చుకోవడం జరిగింది).

**PERIOD 2014 - 2018**

ఇప్పటి వరకు లబ్ధి పొందిన / పొందుతున్న విద్యార్థుల సంఖ్య : 770

10వ తరగతి పూర్తి చేసిన వారు : 230

## 8. How far do you support - ఎంత వరకు ఈ పిల్లలకి చేయూతనిస్తారు?

7వ తరగతి లో విద్యార్థిని తీసుకుని, 10 వ తరగతి పూర్తయ్యేవరకూ పూర్తి బాధ్యతవహిస్తాం. (4 సంవత్సరాలు). ఆ తరువాత కూడా చదువు కొనసాగించాలనే ఆసక్తి ఉన్న వారికి, స్కాలర్షిప్ ద్వారా ఇంటర్మీడియట్ గాని, పాలిటెక్నిక్ గాని, మరే ఇతర కోర్సు అయినా సరే ఎంత వరకు చదివితే అంత వరకు సపోర్ట్ చేస్తామన్న భరోసా ఇవ్వడం జరుగుతుంది.

ప్రస్తుతం వారధి విద్యార్థులు IIIT కాలేజీల్లో కొందరు, జూనియర్ / డిగ్రీ కాలేజీల్లో కొందరు, టీచర్ ట్రైనింగ్‌లో కొందరు ఉన్నారు.

## 9. How many times do you interact with the children- ఒక సంవత్సరంలో ఎన్ని సార్లు మీరు ఈ పిల్లలని కలుస్తారు ? ఏమి మాట్లాడతారు?

వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు తెరిచిన వెంటనే సంవత్సరం మొదట్లో (జూన్ నెలలో) ఒకసారి కలవడం జరుగుతుంది. ఆ సమయంలో నోట్ పుస్తకాలు, ఇతర స్టేషనరీ ఇవ్వడంతో పాటు, వైద్య పరమైన సలహాలు, సంప్రదింపులు ఉంటాయి. ఇదే టైంలో పిల్లలు అందరికీ బట్టల నిమిత్తం కొలతలు (measurements) తీసుకోబడతాయి.

రెండవసారి మరల అక్టోబర్‌లో అందర్నీ కలిసి బట్టలు, అవసరమైన మందులు (medicines) ఇవ్వబడతాయి. అలాగే ప్రతీ ఒక్కరికీ విద్యా ప్రమాణాలు అంచనా వెయ్యడానికి ఒక assessment test పెట్టి, దీని ద్వారా ఎంతమందికి కనీస ప్రమాణాలు ఉన్నాయో, ఎవరు వెనకబడి ఉన్నారో రికార్డ్ చేయ్యడం జరుగుతుంది.

మూడవసారి మరల ఫిబ్రవరి / మార్చి లో కలిసి, వాళ్ళ పురోగతి (విద్యా పరంగా, ఆరోగ్య పరంగా) చర్చించడం. అవసరమైన సలహాలు ఇవ్వడం జరుగుతుంది.

వీటితో పాటు 10వ తరగతి విద్యార్థులు అందరికీ ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, 10వ తరగతి తరువాత వృత్తి, ఉద్యోగ అవకాశాల గురించి చర్చించడం జరుగుతుంది. మా చేయూత 10వ తరగతి వరకు మాత్రమే కాదు, ఆసక్తిని బట్టి పై చదువులకి కూడా సహాయం అందుతుంది అని చెప్పడం జరుగుతుంది.

ప్రతీ మీటింగ్‌కి పిల్లలతో పాటు సంరక్షకులు (guardians) కూడా వస్తారు. అందరికీ అర్థం అయ్యే విధంగా జీవన నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి, కెరియర్ గైడెన్స్ గురించి వివరించడం, పిల్లల్లో ఉన్న భయం, బెరుకు పోయే విధంగా ధైర్యంగా మాట్లాడేలా కొన్ని activities చేయించడం జరుగుతుంది. ఈ టైంలో ప్రత్యేక నైపుణ్యం ఉన్న వాళ్ళను ప్రోత్సహించడం జరుగుతుంది (మిమిక్రీ, డ్యాన్స్, పాటలు, డ్రాయింగ్ ...).

ఈ ఇంటరాక్షన్ టైంలో చాలా మంది రకరకాల సమస్యలు వినిపిస్తారు. వాటిలో కుటుంబ సమస్యలు, పిల్లలు సరిగ్గా తినకపోవడం, వాళ్లు చేసే అల్లరి గురించి, వాళ్ళ ఆరోగ్య విషయాలు మొదలైనవి ఉంటాయి. అలాగే వారధి లాంటి ప్రాజెక్ట్స్ వల్ల తమ పిల్లల భవిష్యత్తు గురించి వారికి ఎలాంటి ధైర్యం, భరోసా కలిగాయో కూడా భావోద్వేగాలతో వివరిస్తూ మాట్లాడతారు.

ఇవే కాకుండా మధ్య మధ్యలో ప్రతీ పాఠశాలకి వెళ్ళి మన పిల్లలందరితో కాసేపు ముచ్చటించడం జరుగుతుంది. వైద్య సహాయం లేదా ఇతర అత్యవసర సహాయం అవసరం అయినప్పుడు కూడా వీళ్ళని కలవడం జరుగుతుంది.

## 10. What are the challenges in Project Vaaradhi- ఈ ప్రాజెక్ట్‌లో ఉన్న ఇబ్బందులు, సవాళ్లు ఏంటి?

### Family Background (కుటుంబ నేపథ్యం)

గ్రామీణ వాతావరణం, పేదరికం, నిరక్షరాస్యత కలబోసిన కుటుంబ నేపథ్యం ఉన్న ఇటువంటి కుటుంబాల్లో ఆలోచనా మార్పు తీసుకురావడం చాలా కష్టంతో కూడుకున్న పని.

It is easy to take a boy out of the slum, but it is very difficult to take the slum out of the boy.

రాజ్యాంగ పరంగా సంక్రమించిన హక్కుల గురించి గాని, ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాల గురించి గాని చాలా తక్కువ మందికి అవగాహన ఉంటుంది. ప్రశ్నించే తత్వం ఉన్నవాళ్ళు చాలా అరుదుగా ఉంటారు, దీనికి ప్రధాన కారణం కుటుంబంలో ఉన్న నిరక్షరాస్యత, సంవత్సరాల తరబడి పేరుకుపోయిన ఒక నిరాస, నిస్పృహ.

వారధి లాంటి కార్యక్రమాల ద్వారా ప్రోత్సాహం అందించి, ఎప్పటికప్పుడు వీళ్ళల్లో సాధికారత పెంచాలని ప్రయత్నించినా కొంతమంది మాత్రం ఇంకా మన ప్రయత్నాన్ని పూర్తి స్థాయిలో అర్థం చేసుకోలేరు. *"ఎవరో వచ్చి మాకు పుస్తకాలు, బట్టలు వగైరా ఇస్తున్నారు అంతే"* అనే భావన వాళ్ళలో ఉండిపోతుంది. ఇటువంటి పిల్లలు వారధి మీటింగ్స్‌కి రాకపోవడం, స్కూల్‌కి కూడా సక్రమంగా హాజరు కాకపోవడం, 10వ తరగతి పూర్తి కాకుండానే చదువు ఆపెయ్యడం (dropout) జరుగుతుంది.

### Academics (విద్యా ప్రమాణాలు)

రకరకాల కారణాల మూలంగా చాలా మంది పిల్లల్లో విద్యా ప్రమాణాలు తక్కువగా ఉంటున్నాయి. స్వతహాగా కాస్త తెలివితేటలు, చదువుపై ఆసక్తి ఉండి, ప్రాథమిక స్థాయిలో సరైన పునాది పడిన వాళ్లు మాత్రం ఈ విషయంలో కొంచెం మెరుగ్గా ఉన్నారు. వీరంతా కూడా ఈ ప్రాజెక్ట్ వల్ల అందుతున్న లబ్ధిని, తమ చుట్టూ ఉన్న అవకాశాలను పూర్తిగా అర్థం చేసుకుని, వాళ్ల పరిధిలో శ్రమిస్తున్నారు. ఇటువంటి వాళ్ళే ఈ ప్రాజెక్ట్ విజయ గాధలు (success stories).

కొంత మంది మాత్రం చదువు పై ఏ మాత్రం ఆసక్తి చూపించడం లేదు. వీరికి ఆటలు, డ్రాయింగ్ వంటి విషయాల్లో ఉన్న ఆసక్తిని గుర్తించి, అటువైపే ప్రోత్సహిస్తూ, ఆసక్తి, ప్రతిభ ఉన్న రంగాల్లోనే వృత్తిని ఎంచుకోవచ్చు అనే విషయాన్ని చెప్పి, ఆ రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించడం జరుగుతుంది.

మరికొంత శాతం మంది ఇటు చదువులో గాని, అటు మిగతా రంగాల్లో గాని ఎటువంటి ఆసక్తి కనపర్చరు. వాళ్ళ ఆసక్తి, ప్రతిభ ఏంటో కూడా తెలుసుకునే సామర్థ్యం ఉండదు. ఇటువంటి వారు ఎప్పుడు చదువు ఆపేస్తారో తెలియదు. ఈ తరహాకి చెందిన వాళ్ళను వృత్తి విద్యా కోర్సుల వైపు మళ్ళిస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఆ రంగంలో పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది.

**Health Issues (ఆరోగ్య సమస్యలు)**

ఆరోగ్య సమస్యల్లో చాలా మందిలో ఉండే అతి ప్రధానమైన సమస్య రక్తహీనత (anemia). దీనికి కారణం సరైన పోషకాహారం, పరిశుభ్రత లేకపోవడం. ఇటువంటి వారికి Pediasure Nutrional Powder వంటివి ఇవ్వడం జరుగుతుంది. వ్యక్తిగత పరిశుభ్రత గురించి కూడా అవగాహన పెంచడం జరుగుతుంది. కొంతమంది HIV సోకిన పిల్లలు కూడా ఉన్నారు. మరి కొంతమంది మానసిక రుగ్మతతో (psychiatric disorder) బాధపడే వాళ్ళు కూడా ఉన్నారు.

**Child Marriages (ఆడపిల్లల బాల్య వివాహాలు)**

ఇప్పటికి కూడా చాలా గ్రామాల్లో బాల్య వివాహాలు (18 సం॥లు కూడా నిండని ఆడపిల్లలకు) జరుగుతున్నాయి. పెద్ద వాళ్ల ఆచార వ్యవహారాలు, అనారోగ్య కారణాల వల్ల కొంత మంది ఆడపిల్లల చదువుని మధ్యలోనే ఆపేసి వాళ్ళకి పెళ్ళిళ్ళు చేసేస్తున్నారు. ఆడపిల్ల చదువుని, జీవితాన్ని అలా అర్థాంతరంగా ముగించొద్దు అని ప్రాధేయపడి మేము వాళ్ళని ఆపగలిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాని చాలా సార్లు విషయం మాకు తెలిసి ఇళ్ళకు వెళ్ళి నచ్చచెప్పే లోపులో జరగాల్సిన నష్టం జరిగిపోతుంది.

## 11. What is the Success Rate - ఎంత వరకు ఈ ప్రాజెక్ట్ సఫలీకృతం అవుతుంది?

### Statistics of beneficiaries (గణాంకాలు) 2014 - 2018

ఇంత వరకు 10వ తరగతి పూర్తి చేసిన వాళ్ళు = 230.

ప్రస్తుతం IIIT, Intermediate, Degree కాలేజీలలో చదువుతున్న వాళ్ళు = 30.

మిగతా వారంతా చదువు అయిపోయి ఉద్యోగాల్లో / వృత్తుల్లో స్థిరపడినవారు మరియు ప్రయత్నిస్తున్నవారు.

ఈ గణాంకాలతో సంబంధం లేకుండా ఈ ప్రాజెక్ట్ వలన చేకూరుతున్న కొన్ని కనిపించని, వెల కట్టలేని ప్రయోజనాలు (intangible & invaluable benefits).

- ✓ కనీసం 10వ తరగతి పూర్తి చేయించడం వల్ల వాళ్ళ కాళ్ల మీద వాళ్లు నిలబడగలమనే ధైర్యం వస్తుంది. ముఖ్యంగా ఆడపిల్లలకి ఆరోగ్యం పట్ల, నైపుణ్యాల పట్ల అవగాహన కలగటం వల్ల తమ సమస్యలను తామే పరిష్కరించుకునే పరిణితి సంపాదించుకుంటున్నారు.
- ✓ ఏనాడూ కనీసం తమ గ్రామం దాటి ప్రక్కనున్న టౌన్‌కి వెళ్లని ఇద్దరు అమ్మాయిలు ఈ రోజు RGUKT IIIT (Rajiv Gandhi University of Knowledge Technologies - Indian Institute of Information Technology,

క్యాంపస్‌లో 6 yr integrated engineering course లో చదువుతున్నారు. http://www.rgukt.in/

- ✓ చింతల సత్య (జడ్.పి.హై స్కూల్, చంద్రంపాలెం) అనే అమ్మాయి వారధి ప్రాజెక్ట్‌లో 3 సంవత్సరాలుగా ఉంది. ఈ అమ్మాయికి తల్లిదండ్రులు లేరు. అమ్మమ్మ సంరక్షణలో ఉండేది. గత సంవత్సరం 10వ తరగతి పూర్తి అయిన వెంటనే వాళ్ల మామయ్య తన ఇంటికి తీసుకువెళ్లిపోయి, ఆ అమ్మాయికి పెళ్ళి చేసెయ్యడానికి సిద్ధపడ్డాడు. ఆ అమ్మాయి ఏడుస్తూ మాకు ఫోన్ చేసి - *"చదువుకోవాలని ఉంది, పెళ్ళి చేసుకోవాలని లేదు, ఎలా అయినా మా వాళ్ళకి నచ్చచెప్పి నన్ను కాలేజీలో జాయిన్ చెయ్యండి"* అనేది. మేము వాళ్ళ ఇంటికి వెళ్ళి, మావయ్యని, మిగతా పెద్దవారిని బ్రతిమాలి *"ఒక్క రెండు సంవత్సరాలు తనను వదిలేయండి. మేమే చదివిస్తాం"* అని నచ్చచెప్పి, ఆ గ్రామానికి దగ్గరలో ఉన్న ఒక కాలేజి వాళ్ళతో మాట్లాడి ఇంటి నుండి కాలేజీకి బస్సులో వెళ్ళేలా ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇప్పుడు ఆ అమ్మాయి చక్కగా చదువుతుంది. తన తరగతి (ఇంటర్మీడియట్, CEC ఇంగ్లీష్ మీడియం)లో మొదటి 3 ర్యాంక్స్‌లో ఉంది. తను కాలేజీలో జాయిన్ అయిన రోజు వచ్చి, మా కాళ్ళ మీద పడి ప్రాజెక్ట్ వారధిని తన జీవితంలో మరవలేనని, ఖచ్చితంగా తను ఒక మంచి స్థాయికి వచ్చి తనలాంటి మరి కొంత మంది ఆడపిల్లలకి ఆసరాగా నిలుస్తానని ప్రమాణం చేసింది.
- ✓ కొంతమంది పిల్లలు ఎవరితోనూ చెప్పకోలేని కొన్ని విషయాలు మాతో పంచుకుంటున్నారు. ఉదాహరణకి - *"ఇంట్లో ఎటువంటి ఆదరణ / పలకరింపు లేకపోవడం వల్ల ఎవరైనా కాస్త ప్రేమగా మాట్లాడితే వెంటనే వారి పట్ల ఆకర్షితమై, అదేంటో పూర్తిగా అర్థం కాకుండానే దారి తప్పే ప్రమాదం ఉంది. ఈ వారధి ప్రాజెక్ట్ ద్వారా మీరు మాకు చెప్పే మంచి విషయాలు, జీవితం పట్ల స్పష్టమైన అవగాహన అటువంటి ప్రమాదం బారిన పడకుండా కాపాడుతున్నాయి"*.
- ✓ వెంకట లక్ష్మి (9వ తరగతి, జడ్.పి.హై.స్కూల్, వడ్లమూరు) అనే అమ్మాయి వాళ్ల అమ్మ మంచాన పడ్డప్పుడు, ఈ అమ్మాయి ఉదయాన్నే 5 ఇళ్ళల్లో పాచిపని చేసుకుని స్కూల్‌కు వచ్చేది. తెలివైన అమ్మాయి, పైగా క్రీడల్లో చురుగ్గా పాల్గొనేది. ఆ అమ్మాయిని వెంటనే పనిలోంచి మాన్పించి వాళ్ళ అమ్మ కోలుకునే వరకు కుటుంబ పోషణకి నెలకు కొంత మొత్తం ఇవ్వడం జరిగింది. ఆ భరోసాతో ఆ అమ్మాయికి, తల్లికి కూడా కొండంత అండ దొరికినట్లు అయ్యింది. వెంకట లక్ష్మి కబడ్డీ క్రీడలో రాష్ట్ర స్థాయికి కూడా ఎంపికయ్యింది. తను భవిష్యత్తులో ఖచ్చితంగా ఒక గొప్ప క్రీడాకారిణి (sports star) అయ్యే అవకాశం ఉంది.
- ✓ పిఠాపురం మండలంలో ఒక తల్లి మాట - *"మాకు బంధువులు చాలా మంది ఉన్నా సరే వాళ్ళు మా పిల్లలకి సహాయం విషయంలో ఏ మాత్రం ముందుకు రావడం లేదు. అదీ గాక మీ అమ్మాయికి పెళ్ళి చేసేయండి, లేకపోతే బాగోదు అనేటువంటి ఉచిత సలహాలు మాత్రం ఇస్తున్నారు. ఈ వారధి ప్రాజెక్ట్‌లో మా పాపని మీరు దత్తత తీసుకున్న తరువాత, మీరు చెప్పే మాటలు విన్న తరువాత మాకు ఒక నమ్మకం, భరోసా వచ్చింది. మా అమ్మాయికి పెళ్ళి అనే దాని గురించి అస్సలు ఆలోచించను. తను పూర్తిగా స్థిరపడేవరకు పెళ్ళి ఊసే తీసుకురాను. అవసరమైతే మీతో పంపించేస్తాను. మీరే ఏదైనా హాస్టల్‌లో చేర్చి చదివిద్దురుగాని, మీ మీద మాకు పూర్తి నమ్మకం ఉంది. మా బంధువులు, ఆత్మీయులు మీరే"*.

ఇటువంటి మాటలు వింటున్నప్పుడు, ఇలాంటి అనుభవాలు ఎదురౌతున్నప్పుడు ఈ ప్రాజెక్ట్ ద్వారా కొన్ని జీవితాలు ఖచ్చితంగా మార్చగలుగుతున్నాము అనిపిస్తుంది. *భావోద్వేగాలతో ముడిపడిన ప్రాజెక్ట్ ఇది. కేవలం గణాంకాలతో సక్సెస్ రేట్ కొలవడం అసంభవం.*

To the world, you may be one person, but, To one person you may be the world. Vaaradhi has been the world to many underprivileged children and their families.

## 12. Govt. spends approximately Rs. 60k per child per year for education. Why are you adding more money to it instead of finding ways to effectively utilize that money and get better results? - ఇప్పటికే ప్రభుత్వం ప్రతీ విద్యార్థి చదువు నిమిత్తం సంవత్సరానికి 60 వేల రూపాయలు ఖర్చు చేస్తుంది. అది సద్వినియోగం చేసుకునే మార్గాలు, పరిష్కారాలు అన్వేషించకుండా మరల ఇలా ఖర్చు పెట్టడం ఎంతవరకు సబబు?

ఇది పాలసీ మేటర్‌కి సంబంధించిన విషయం. వివిధ సంస్థలు ఇలాంటి సమస్యల పరిష్కారాల కోసం ప్రయత్నాలు. పోరాటాలు చేస్తున్నాయి. పరిస్థితి మెరుగుపడటానికి కాస్త సమయం పట్టవచ్చు. ఈ లోగా ఇటువంటి కుటుంబాలను పట్టించుకోకుండా వదిలెయ్యడం సమాజానికి క్షేమం కాదు. అందుకే ఇటువంటి ప్రాజెక్ట్స్ అవసరం ఉంది.

## 13. What a service it is to work for this kind of project - ఇలాంటి ప్రాజెక్ట్ తలపెట్టడం నిజమైన సేవ కదా ?

Not at all, కానే కాదు. ఇది ఒక సామాజిక బాధ్యత. అందరు వ్యక్తులు పుట్టిన వెంటనే ఇంచుమించు ఒకే తెలివితేటలు, సామర్థ్యం కలిగి ఉంటారు. కాని వాళ్ళకి ఉన్న వనరులు, లభించే అవకాశాలు మూలంగా మాత్రమే వాళ్ళ ఎదుగుదల ఉంటుంది. చాలా మందికి లేని వనరులు మనకి ఉండటం వలన, వాళ్ళకి రాని అవకాశాలు మనకి రావడం వల్ల మాత్రమే మనలో చాలా మంది ఈ మాత్రం ఎదిగి, నేడు ఈ స్థాయిలో ఉన్నాం. మనకంటే తెలివైన, మనకన్నా కష్టపడగల వాళ్ళతో మనం పోటీ పడలేదు. There was no fair competition. కాబట్టి, ఇది కేవలం మన గెలుపు కాదు, మన ఎదుగుదలలో వాళ్ల పాత్ర కూడా ఉంది. అది మనం గుర్తించాలి. అది గుర్తించిన రోజు మన బాధ్యత గుర్తుకు వస్తుంది. ఇటువంటి ప్రాజెక్ట్స్ ద్వారా కనీసం కొన్ని జీవితాలనైనా వెలిగించే ప్రయత్నం చెయ్యగలుగుతాం.

## 14. What does it take to scale up Project Vaaradhi in other districts? - ఇతర జిల్లాల్లో వారధి ప్రాజెక్ట్ విస్తరించాలంటే ఏమి కావాలి?

### వ్యయం (Budget)

విద్యార్థికి నేరుగా అందే అవసరాలతో పాటు, వారధి టీం గౌరవ వేతనం (honourariums), రవాణా (transport) లాంటి ఖర్చులు అన్నీ కలుపుకుని సగటున ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి సుమారు 6 వేలు రుపాయలు ($100) ఖర్చు అవుతుంది.

| | | |
|---|---|---|
| వారధి ప్రాజెక్ట్ కాల పరిమితి | = | 4 సంవత్సరాలు (7వ తరగతి - 10వ తరగతి) |
| ఒక విద్యార్థికి ఒక సంవత్సరానికి | = | రూ. 6 వేలు ($100) |
| ఒక విద్యార్థికి పూర్తి ఖర్చు | = | రూ. 6 వేలు x 4 = రూ. 24 వేలు ($ 400) |
| **100 మందికి అయ్యే ఖర్చు** | **=** | **రూ. 24 వేలు x 100 = రూ. 24 లక్షలు ($ 40,000)** |

### విధానం (Approach)

జిల్లాలో ఒక మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలి. ఒక మండలంలో సుమారుగా 8 -10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉంటాయి. సగటున ఒక్కో పాఠశాలలో 10 - 15 మంది విద్యార్థులు ఉంటారు. కాబట్టి ఒక మండలం నుండి 100 మంది వరకు విద్యార్థులను తీసుకోవచ్చు. అందరూ 5 -10 కిలోమీటర్ల దూరం లోపులోనే ఉంటారు కాబట్టి ప్రాజెక్ట్ నడపడం కష్టం అవ్వదు. మండలాన్ని ఎంచుకున్న తరువాత ఈ ప్రాజెక్ట్ వివరాలు జిల్లా శాఖాధికారికి తెలియజేయాలి. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులని వ్యక్తిగతంగా కలిసి ఈ ప్రాజెక్ట్ గురించి అర్థం అయ్యేలా వివరించాలి. తరచూ మన పిల్లల కోసం పాఠశాలకి వస్తూ ఉంటాం అన్న విషయాన్ని తెలియజేయాలి. పాఠశాల యాజమాన్యం సహకారం లేకపోతే ఇటువంటి ప్రాజెక్ట్స్ దీర్ఘకాలం నడపలేము.

### క్షేత్ర స్థాయి టీం (Team at Ground Level)

మొత్తం ప్రాజెక్ట్‌లో అతి ప్రధానమైన అంశం ఇది. పిల్లల మీద ప్రేమ ఉండి, స్వచ్ఛంద సంస్థలో పూర్తి స్థాయి పనిచేసే ఆసక్తి, తపన ఉన్న వాళ్ళు మాత్రమే ఇటువంటి ప్రాజెక్ట్స్‌లో పని చెయ్యగలరు. ఎందుకంటే తరచూ పాఠశాలలకి, ఇళ్ళకి వెళ్ళాలి. పిల్లలతో పెద్ద వాళ్ళతో వాళ్ళ స్థాయికి దిగి ఓపిగ్గా మాట్లాడాలి. విషయాలన్నీ ఒకటికి రెండు సార్లు వివరించాలి. ఒక్కొక్కసారి పాఠశాల యాజమాన్యం, అధికారులు దురుసుగా ప్రవర్తిస్తుంటారు. అటువంటి సమయంలో కూడా సంయమనం పాటించి, తగ్గి ఉండాలి. అలా ఉంటేనే మన పిల్లలను మనం చేరుకోగలం. ఈ ప్రాజెక్ట్ ద్వారా మనం ఎవరినో ఉద్ధరించేస్తున్నాం అనే భావనతో కాకుండా, వాళ్ళకి సహాయం చేయడం వల్ల మనల్ని మనం ఉద్ధరించుకుంటున్నాము అనే భావనతో పనిచేయాలి. ఇటువంటి భావజాలం ఉన్న వ్యక్తులతో మాత్రమే ఇటువంటి ప్రాజెక్ట్స్ నడపడం సాధ్యపడుతుంది.

# 15. Snapshot of Vaaradhi Children Data (2017-2018)

Here is the Snapshot of Data from MS Access Database

**DATA BY GENDER**

| spid | TANA | |
|---|---|---|
| **Row Labels** | **Count of Firstname** | % |
| B | 234 | 43% |
| G | 307 | 57% |
| **Grand Total** | **541** | 100% |

**DATA BY CLASS**

| spid | TANA | |
|---|---|---|
| **Row Labels** | **Count of Firstname** | % |
| 6 | 5 | 1% |
| 7 | 81 | 15% |
| 8 | 210 | 39% |
| 9 | 196 | 36% |
| 10 | 49 | 9% |
| **Grand Total** | **541** | 100% |

**DATA BY RESERV. CATEGORY**

| spid | TANA | |
|---|---|---|
| **Row Labels** | **Count of Firstname** | % |
| BC | 215 | 40% |
| OC | 181 | 33% |
| SC | 140 | 26% |
| ST | 5 | 1% |
| **Grand Total** | **541** | 100% |

**DATA BY BLOOD GROUP**

| spid | TANA | |
|---|---|---|
| **Row Labels** | **Count of Firstname** | |
| A- | 2 | 0% |
| A+ | 98 | 18% |
| AB+ | 32 | 6% |
| B- | 4 | 1% |
| B+ | 178 | 33% |
| O- | 5 | 1% |
| O+ | 221 | 41% |
| (blank) | 1 | 0% |
| **Grand Total** | **541** | 100% |

**DATA BY HIV POSITIVE**

| spid | TANA |
|---|---|
| HIV SWT | TRUE |
| **Row Labels** | **Count of Firstname** |
| **B** | **2** |
| **Burugupudi, ZPH** | **1** |
| Krupanandam | 1 |
| **Pithapuram, RRB** | **1** |
| Karuna Sagar | 1 |
| **G** | **1** |
| **Mahatma Gandhi** | **1** |
| Sai Aswini | 1 |
| **Grand Total** | **3** |

## Observations

- 75% of our children are single mother and only 7% are single father.
- We give priority to girl children (57%) for obvious reasons. This year 36 Children were given bicycles out of which 25 are girls (69%).
- We also have 3 children who are HIV infected and on medication

## 16. Menstrual Hygiene Sessions for Adolescent Girls

In all 60+ schools where our Vaaradhi children are present, we conducted menstrual hygiene awareness sessions for adolescent girls. This was intended to empower the girls in the subject also to provide the sanitary napkins to needy girls. There is a supplemental document on Menstrual Hygiene Awareness Programme in Vaaradhi Schools.

## 17. Challenges

In spite of the difference we make in the lives of these underprivileged children, we do face the following challenges in the process.

1. No one understands / welcomes the idea of helping the children without expecting any return.
2. No required attention paid by any govt. official / school staff. Any slight effort in addition to their regular work is treated as a big pain.
3. Very hard to get hold of committed volunteers who can help us consistently. Relying on volunteers each time causes the delay in deliverables.
4. Have to make multiple visits to each school. HM/Principal is too busy with out of school activities/meetings. No defined process to identify / work with the school-in-charge.
5. School administration (Head Master/ Head Mistress) comes up with his/her own proposals about funding the school infrastructure which we have to listen to each time and push back.
6. Lot of officials are very particular about the protocol – ego issues.
7. Quality of deliverables from many schools is very poor. Most of the time we need to make few trips to get any student data that we request from them. Not many teachers realize the tireless effort and the amount of money that we put in to help these children.
8. Absenteeism of students while attending training camps, health checkups etc.
9. It is hard to locate students during the holidays. Most of them do not inform of the changed contact numbers and/or address.
10. Very hard to counsel illiterate parents to stop child marriages in villages. We have failed to stop some of our girls getting married to after 10th class.
11. Drop out of some children from school in spite of regular counseling
12. There are practical issues in getting the children together to impart training programmes like Computer Literacy Programme and Spoken English. Schools are reluctant to send them

during schools hrs. There are security issues to bring them after schools hrs. This is even more challenging in urban schools where the children are scattered and travel lot more distance to come to school

However, none of the above challenges discourage us since the smile in the face of our children is all that we care and we will continue to work around these challenges and do the best to make a difference for our children.

## 18. Project Cost – Estimated Vs Released Vs Actual

Total Estimated Budget for FY 2017-2018 = Rs. 32,16,300/-

Total Fund Released by TFI Vijayawada = Rs. 28,37,599/-

Total Actual Fund Spent (Apr 2017-Mar 2018) = Rs. 28,41,744/-

Amount Overspent in FY 2017-2018 = Rs. 4,145/-

*(This will have to be recovered from FY 2018-2019 Fund)*

## Summary of Expenses by Head Of Account

| | | | |
|---|---|---|---|
| **TFI-VAARADHI : FY 2017-2018 (Term 1 + Term 2 + Term 3 + Term 4)** | | | |
| **ACTUALS SPENT (Apr 2017 - Mar 2018)** | | | |
| **HEAD OF ACCOUNT** | | **AMOUNT** | **Verified** |
| **BASIC NEEDS AT HOME** | Rs. | 6,65,391 | Per TALLY Report |
| **BASIC NEEDS AT SCHOOL** | Rs. | 2,23,582 | Per TALLY Report |
| **COUNSELLING** | Rs. | 5,72,932 | Per TALLY Report |
| **MEDICAL NEEDS** | Rs. | 2,37,178 | Per TALLY Report |
| **REMEDIAL TEACHING** | Rs. | 2,48,255 | Per TALLY Report |
| **SUPPORT SERVICES** | Rs. | 8,62,906 | Per TALLY Report |
| **TOTAL by HEAD OF ACCOUNT** | **Rs.** | **28,10,244** | |
| **FIXED ASSETS Purchased - Desktop for Office Use** | | 31500 | |
| **TOAL SPENT FY 2017-2018** | **Rs.** | **28,41,744** | |

## 19. Documentation on Google Drive

A Youtube Channel has been created for **TANA Foundation India (TFI)** in which a new playlist named **Vaaradhi** contains the video recordings of success stories.

**Here is the link for TFI Google Drive – Complete Documentation**

https://drive.google.com/drive/folders/0BzuHKFLOcMcieUhXMURnM3dZNjg

**Here is the link for TFI You Tube Channel**

https://www.youtube.com/playlist?list=PLB0CEo5IzY3Cb4sWLKZZ1JVS35eLrdOU8

**Here is the link for TFI Google Drive – Success Stories**

https://drive.google.com/drive/folders/1z9LM0Ne750kekW9UJyXm373hTkC4JiMB

**Here is the link for TFI Google Drive – School HM Letters**

https://drive.google.com/drive/folders/1LTs9z16vVfENWBR8bcCx2_0joywbaZkn

## 20. Miscellaneous Updates

**One of the question raised previously by one of us that why are we taking BC, SC, ST children as they have government grants to take care and we should be taking care of OC children only. Also were asking if these children are poor and have some white ration card they get the medical facilities free through Government insurance program. Why are we spending money for them?**

There are several gov. schemes available to reserved candidates which don't get implemented at ground level for several reasons including:

A. Lack of awareness in children and parents about such schemes

B. Lack of continued follow up from school administration

C. Rename/Revive of these schemes from time to time by the govt which adds more confusion
D. Unplanned Budget cuts for these schemes
E. Unless they are in hostel (social welfare, tribal welfare, KGBV, AP Residential etc.), majority of the government benefits do not reach out to the school children

There needs to be a dedicated and constant follow up at school level to bring awareness among children, parents and school administration about the available govt benefits. This requires lot of time, coordination with various departments and govt officials in Education, Medical etc.. This itself can be a separate project.

Also, coming down to free surgeries under Arogyasri (Now renamed as NTR Vaidya Seva) scheme for white ration card holders, the surgery itself is free but not the pre-surgery consultation, transportation, lab tests, medicines and post-surgery follow ups. The child/parent has to spend considerable amount of money before he/she even applies for and become eligible for free surgery.

Another classic example is - fixing the implants into the body is covered under Arogyasri. However, removal after the heal is not covered and the patient has to bear 100% cost. We went through similar situations in the past.

Also, there is already one wonderful scheme called JBAR (Jawahar Bala Arogya Raksha) also renamed as RBSK (Rashtriya Bal Swasthya Karyakram) to screen all govt school children from Age 0 to 16 yrs to screen FREE OF COST and also follow up on any referrals. As you may guess, it is not happening at the ground level. Surprisingly, many head masters are not even aware of it even today.

So, as part of Vaaradhi project, we are filling out the gap so that the child gets timely care.

For the above reasons mentioned, we treat the reserved category kids the same as OC kids. Moreover, once they pass out 10th class, reserved kids have better chances to be eligible for the govt schemes, scholarships and jobs. This increases our project success rate.